రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



## ఏయూలో ఉత్తమ అధ్యాపకులకు సత్కారం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో ఉత్తమ అధ్యాపకులను సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకష్ణన్ చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పలు విభాగాల నుంచి ఉత్తమ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని శాలువా, పూలదండలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈకార్యక్రమానికి హైదరాబాద్ ఐఐటీ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ ప్రదీప్‌రామన్‌చర్ల హజరై అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ అధ్యాపకవృత్తి, సమకాలిన సమాజంలో వస్తున్న సాంకేతిక విప్లవం, విద్యాభోధన, మానవతావిలువలు, వ్యక్తిత్వ వికాసం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అధ్యాపకులు మల్లికార్జున్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రతిభలను సన్మానించి ప్రశంసాపత్రంతో పాటు బహుమతులు అందజేశారు. శ్రీదేవి సమన్వయకర్తగా వ్యవహరించిన ఏయూ సిఇఓ నీలిమ, వైస్‌చాన్సలర్ రామచంద్రం, రిజిస్ట్రార్ సమీన్‌ఫాతిమా, డీన్లు విష్ణుమూర్తి, విజయ్‌కుమార్, వి.ఎస్.రావు, నారాయణరెడ్డి, ముత్తారెడ్డి, పలు విభాగాధిపతులు పాల్గొన్నారు.

## గణపయ్యకు మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**కొత్తూర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** కొత్తూర్ పురపాలికలో గణపతి నవరాత్రుల ఉత్సాహంలో భాగంగా 8వ వార్డులో ప్రభుత్వ ఉన్నత పాఠశాల పక్కన సత్యసాయి యూత్ క్లబ్ అధ్యక్షులు వి. రాజుముదిరాజ్, ఉపాధ్యక్షుడు చోటు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... గణపతి నవరాత్రి ఉత్సవాలను యువకులు, కాలనీవాసులు అందరూ శాంతి సౌభ్రాతృత్వాలు వెల్లివిరిసెల శాంతియుతంగా ఆనందత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఎవరెన్ని ఆటంకాలు సృష్టించిన వాటిని వినాయకుని దీవెనలతో అధిగమిస్తూ, తలపెట్టిన కార్యాలు నిర్విఘ్నంగా కొనసాగేలా, సుఖశాంతులతో జీవించేలా కొత్తూర్ పురపాలతో పాటు మండలంలోని ప్రజలందరికి ఆ ఏకదంతుని దీవెనలు అందాలని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి మనసారా భగవంతు ప్రార్థించారు. అనంతరం యూత్ సభ్యులు ప్రతాప్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో యూత్ సభ్యులు, భక్తులు తదితరులు ఉన్నారు.

# కిడ్నీ వ్యాధిగ్రస్తులకు త్వరలోనే ఆసరా పింఛన్లు

**విద్యాశాఖమంత్రి సబితాఇంద్రారెడ్డి**



కొత్తగా మంజూరు అయిన ఆసరా పింఛన్ లబ్దిదారులకు కార్డులు పంపిణీ చేస్తున్న మంత్రి సబితారెడ్డి, జెడ్పి చైర్‌పర్సన్ అనితారెడ్డి

**కందుకూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను గుర్తించి దానికనుగునంగా పథకాలు అమలు చేస్తున్న మానవతా వాది సిఎం కేసిఆర్‌అని అతడు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోతారని రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన ఆసరా పెన్షన్లను మాదాపురం, జబ్బార్‌గూడ, రాచులూరు, తిమ్మాపురం గ్రామాలకు చెందిన లబ్దిదారులకు తిమ్మాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన పంపిణీ కార్యక్రమంలో కార్డులను జెడ్‌పి చైర్‌పర్సన్‌తో కలిసి పంపిణీ చేశారు. తిమ్మాపురం సర్పంచ్ గంగాపురం గోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ముఖ్య మంత్రి ఆలోచనలనుండి వచ్చినవేనన్నారు. ఈ రాష్ట్రంలో అమలు జరుగుతున్న పథకాలను చూసి పక్క రాష్ట్రాల ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో జన్మించి ఉంటే బాగుండేదని ఆలోచిస్తున్నారని సమీపంలోని ప్రాంతాలు తమ నప్రాంతాన్ని తెలంగాణ రాష్ట్రంలో కలపాలని ఆయా రాష్ట్రాల ప్రజలు ఆయా ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. గత పాలకులు రెండువందల పింఛన్ డబ్బులు ఇచ్చి చేతులు దులుపుకునే వారని నేడు రూ. 2016 సాదారణ పింఛన్‌లు దివ్యాంగులకైతే రూ.3016 ఇస్తున్నారని నేడు కిడ్నీబాధితుల కష్టాలు గుర్తించిన కేసిఆర్ వారికి ఆసరా పింఛన్ ఇవ్వడానికి చర్యలు తీసుకుని మానవత్వాన్ని చాటుకుంటున్నారని పేర్కొన్నారు. వృద్ధాప్యంలో కుటుంబానికి భారం కాకుండా ధీమాగా ఉండడానికి చిన్నారుల ప్రేమను పొందడానికి ఈ ఆసరా పథకం లబ్ధిదారులకు దోహదపడుతుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల విషయమై ప్రజలు ఆలోచించాలని వాటిపైన చర్చ జరపాలని గతంలో ఉన్న కార్యక్రమాలు నేడు అమలు జరుగుతున్న కార్యక్రమాల ఎలా అమలు జరుగుతున్నాయో బేరీజు వేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకం ఏదో ఒకటి చేరని గడపంటూ లేదని ఒక ఇంటి పెద్దగా కుటుంబ బాధ్యతలను తీసుకుని రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతున్నారని వారికి ప్రజలు అండగా నిలవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితాహరినాథరెడ్డి మాట్లాడుతు కేసిఆర్ నాయత్వంలోని ప్రతి సంక్షేమ పథకం జనరంజకంగా సాగుతుందని ప్రజలకు భరోసాను నింపుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ కార్యక్రమాలకు అంగా నిలవాల్సిన బాధ్యత ప్రజలపైన ఉంటుందన్నారు. ఈ రోజు దేశ ప్రజలే కాకుండా ఇతర దేశాలు సహితం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను నిశితంగా పరిశీలిస్తున్నాయన్నారు. విపక్షాల రాద్దాంతం అధికారంకోసం మాత్ర మేనని వారు అధికారంలలో ఉన్న రాష్ట్రాలలో ఇలాంటి పథకాలు అమలు జరగడంలేదని ప్రజలు కోపంగా ఉన్నారని చేతనైతే వారికి సమాధానం చెప్పి ఈ ప్రాంతంలో ప్రశ్నించాలని చురకలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కె పాండురంగారెడ్డి, జెడ్పిటిసి బి జంగారెడ్డి, ఎంపిపి యం జ్యోతి, వైస్ ఎంపిపి జి శమంత, ఎఎంసి చైర్మన్ యస్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డి చంద్రశేఖర్, మాజీ ఎంపిపి వి శోభ, ఎంపిటిసి ఈశ్వర్‌గౌడ్, టిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు మన్నె జయేందర్, ఎంపిడిఓ వెంకట్‌రాములు, డా సంధ్యారాణి, ఎపిఓ రవీందర్‌రెడ్డి, సిఐ క్రిష్ణంచారి తోపాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పిఎసిఎస్, ఎఎంసి డైరెక్టర్‌లు, టిఆర్‌ఎస్ శ్రేణులు, అభిమానులు ఆసరా పింఛన్ల లబ్దిదారులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



స్వచ్ఛ గురుకుల్ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ జాన్ శ్యాంసన్, మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక నర్సింహారెడ్డి

## స్వచ్ఛ గురుకుల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ జాన్ శ్యాంసన్**

**మేడ్చల్, సెప్టెంబర్ 8. ప్రభాతవార్త ః** విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం గా చేపడుతున్న స్వచ్ఛ గురుకుల్ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ జాన్ శ్యాంసన్ అన్నారు. స్వచ్ఛ గురుకుల్ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ పరిధి కిష్టాపూర్‌లో గల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో గురువారం వ్యర్థాల తరలింపు, పాఠశాల భవణం, వసతి గదుల శుభ్రం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణతో మొక్కలు నాటి, విద్యార్థులకు పరిశుభ్రతపై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే విద్యాలయాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే వారు చదువుమీద శ్రద్ధ కనుబరుస్తారని అన్నారు. అనంతరం మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక నర్సింహారెడ్డి మంత్రి మల్లారెడ్డి ఆదేశాల మేరకు స్వచ్ఛ గురుకుల్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన గురుకులాలుగా తీర్చిదిద్దడమే స్వచ్ఛగురుకుల్ ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శైలజ, ఉపాధ్యాయులు టీపీవో రాజీవ్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాంచందర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ విఘ్నేశ్వర్, మున్సిపల్ అధికారులు మహేశ్వర్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి: జడ్పీ చైర్మన్




స్వచ్ఛ గురుకుల్ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, సందీప్ రెడ్డిలు

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 8, ప్రభాత వార్త:** విద్యా సంస్థలు పచ్చదనం, పరిశుభ్రత పాటించాలని మేడ్చల్ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్‌లోని మహిళా డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలో గురువారం స్వచ్ఛ గురుకుల్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మేడ్చల్ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డితో పాటు భువనగిరి యాదాద్రీ జిల్లా జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యాసంస్థలు పచ్చదనం పెంపొందించాలని అన్నారు. పర్యావరణ సమతుల్యతకు మొక్కలను పెంచాలని అన్నారు. ప్రతి విద్యాసంస్థ స్వచ్ఛత పాటించాలని కోరారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో విద్యార్థులతో ఇరువురు జడ్పీ చైర్మన్‌లు మొక్కలు నాటి నీళ్ల పోశారు. ఈ కార్యక్రమంలో రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లికట్ట అంబ భవాని ఆలయంలో చోరీ

- 8.5 కేజీల వెండి ఆభరణాలు అపహరణ
- ప్రభా కిరీటాల విలువ సుమారు రూ.5 లక్షలు
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఏసీపీ కుష్కాలర్



చోరీకి గురైన విగ్రహాలు దొంగతనం



జరిగిన తీరును పరిశీలిస్తున్న ఏసీపీ కుషాల్కర్, తదితరులు

**షాద్‌నగర్, సెప్టెంబర్ 8, (ప్రభాతవార్త) :** ప్రసిద్దిగాంచిన శ్రీ ఎల్లికట్ట అంబ భవాని మాతా ఆలయంలో బుధవారం రాత్రి దొంగతనం జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు దేవాలయంలోకి అర్థరాత్రి ప్రవేశించి 8.5 కిలోల విలువ గల వెండి అభరణాలు ప్రభా కిరిటాలను దొంగిలించారు. వీటి విలువ సుమారు 5లక్షలపైగా ఉంటుందని పూజారులు అంచనా వేశారు. భవాని మాతకు సంబంధించిన నాలుగు ప్రభా కిరిటాలతో పాటు వినాయకుడి కవచం ఎత్తుకెళ్లిన దొంగలు. అతిపురాతనమైన ఈ దేవాలయంలో దొంగతనం జరగడం ఇదే మొదటి సారి. ప్రభుత్వ ఎండోమెంట్ పరిధిలో గల ఈ ఆలయం నిత్య పూజలు అందుకుంటూ దినదినాభివృద్ధి చెందుతుంది. ఆలయంలో చోరీ జరగడం పట్ల భక్తులు, గ్రామస్థులు దిగ్భ్రాంతికి గురయ్యారు. దొంగలను విలైనంత త్వరగా పట్టుకొని శిక్షించాలని వారు కోరుతున్నారు.

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఏసీపీ కుష్కాలర్**

ఎలికట్ట గ్రామ శివారులోని అంబా భవాని మాతా ఆలయంలో జరిగిన దొంగతనాన్ని తెలుసుకున్న షాద్‌నగర్ ఏసీపీ కుషాల్కర్ స్థానిక సీఐ నవీన్ కుమార్‌తో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ స్థానిక మీడియాతో మాట్లాడుతూ.... దేవాలయాలను కొందరు లక్ష్యంగా చేసుకొని ఇటీవల కాలంలో చోరీలు జరుపుతున్నారని ఆయన పేర్కొన్నారు. రెగ్యులర్‌గా దేవాలయాలకు వచ్చి అవకాశం కోసం చూసిన వారే ఈ చోరీకి పాల్పడి ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. గతనెల 28వ తేదిన చౌదరిగూడ మండలంలో కూడా ఇదేవిధంగా చోరీ జరిగిందని, అదేవిధంగా కుల్కచర్లలో కూడా దేవాలయాల్లో చోరీ జరిగిందని, వర్షం వచ్చినప్పుడుల్లా ఎవరు ఉండరని ఉద్దేశ్యంతో దొంగలు ఈ చోరీలకు పాల్పడుతున్నట్లు ఏసీపీ కుషాల్కర్ అనుమానం వ్యక్తం చేశారు. భవాని మాత దేవాలయంలో సీసీ కెమెరాలు ప్రస్తుతం లేవని పేర్కొన్నారు. ఆలయంలో పునర్నిర్మాణం పనులు చేపడుతుండటంతో సీసీ కెమెరాలు తీసివేశారని ఆయన తెలిపారు. సాంకేతిక ఆధారాలతో దొంగలను త్వరలోనే పట్టుకుంటామని కుషాల్కర్ మీడియాకు తెలిజేశారు. ఏసీపీ వెంట సీఐ నవీన్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, స్థానిక సర్పంచి సాయి, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## చేపపిల్లల పంపిణీ నిలిపివేయాలని వినతి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పట్టణంలోని చెరువుల్లో చేపలవేటపై హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నందున ఉచిత చేపపిల్లల పంపిణీని నిలిపివేయాలని కోరుతూ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎం.నరేశ్ ముదిరాజ్ మత్స్యశాఖ కమీషనర్, మేడ్చల్ జిల్లా కలెక్టర్, జిల్లా మత్స్యశాఖ అధికారికి వినతిపత్ర ం అందజేశారు. కొందరు వ్యక్తులు అధికారులకు తప్పుడు పత్రాలు సమర్ప్ంచి అక్రమంగా మత్స్యకార సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. ఈఆరోపణలపై గతంలో మత్స్యశాఖ అధికారులు విచారణ జరిపారని, 2013 నుంచి కేసు కోర్టులో నడుస్తుందని ఇప్పటి వరకు చేపపిల్లల పంపిణీ జరగలేదన్నారు. కోర్టు తుది తీర్పు వచ్చేంత వరకు ఘట్‌కేసర్‌లోని చిన్నచెరువు, రాయికుం ట, చెట్టెరుకుంట చెరువుల్లో చేపపిల్లల పంపిణీని నిలిపి వేయాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## నిమజ్జనానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలి: జడ్పీచైర్మన్



నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** ఎదులాబాద్‌చెరువులో శుక్రవారం జరిగే వినాయక నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు చేసి సజావుగా జరిగేలా చూడాలని మేడ్చల్ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబా ద్‌లోని లక్ష్మినారాయణచెరువు మినిట్యాం క్‌బండ్‌పై చేస్తున్న వినాయక నిమజ్జన ఏర్పా ట్లను ఆయన పరిశీలించారు. ఘట్‌కేసర్ మున్సి పల్ ఆధ్వర్యంలో క్రేన్ ఏర్పాటు చేశారని, ట్రాఫిక్ నియంత్రణ, అవసరమైన చోట్ల లైట్లు, పారిశుద్య పనులు సరిగ్గా చేయాలని ఆయన సూచించారు. గణేశ్ నిమజ్జన ఘట్టం ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. సర్పంచ్ కాలేరు సురేశ్, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, గ్రామ కార్యదర్శి ఉష ఉన్నారు.



మంత్రుల చేతుల మీదుగా రజక ఆత్మభవణ పత్రాన్ని అందుకుంటున్న ఎమ్మెల్సీ

## రజకుల ఆత్మభవణాల నిర్మాణాలకు సీఎం కేసీఆర్ గ్రీన్ సిగ్నల్

**తమ కలనెరవేరింది, రజక సంఘాల జేఏసీ పి అంజనేయులు**

**మేడ్చల్, సెప్టెంబర్ 8. ప్రభాతవార్త ః** రజకుల అభ్యుదయానికి టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని రజక సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పంజగారి అంజనేయులు అన్నాడు, గురువారం నగరంలోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రకటించిన రజకుల ఆత్మభవణాల నిర్మాణంలో భాగంగా మేడిపల్లి భవణానికి సంభందించి మంత్రులు గంగుల కమలాకర్, శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి చేతుల మీదుగా రజకుల ఎమ్మెల్సీ భస్వరాజ్ సారయ్య, అంజనేయులు నిర్మాణ పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మేడ్చల్‌కు చెందిన అంజనేయులు మాట్లాడుతూ రజక అభివృద్ధికి గాను ముఖ్యమంత్రి గతంలో ప్రకటించిన విదంగా రజకుల ఆత్మభవణాలను ఏర్పాటు చేయడానికి సానుకూలత ప్రకటించి సర్టిఫికెట్లు జారి చేయడం అభినందనీయమని, అదే విదంగా తమకు ఉచిత కరెంట్‌తో పాటు రజకులకు అవసరమైన పనిముట్లను అందజేసి ఆదర్శవంతమైన ముఖ్యమంత్రి సేవలు అభినందనీయమని అన్నాడు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**కొత్తూర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :**

కొత్తూర్ ప్రపోలిక కేంద్రానికి చెందిన పెద్దిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి (36) వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై సయ్యద్ తెలిపిన వివరాల ప్రకారం....మృతుడు గత ఆరు నెలల నుండి పిడిఆర్ కన్ ్ర్షక్షన్స్ పేరిట నిర్వహిస్తున్న వా ్యపారం సరిగ్గా నడవక నష్టం రాగా ఆర్థిక ఇబ్బందులతో తరుచుగా బాధపడుతూ ఉండేవాడు. ఈ నేపథ్యంలో తీవ్ర నిరాశ నిస్పృహాలకు లోనై బుధవారం రాత్రి ఉరి వేసుకున్నాడు. ఈమేరకు మృతుడు తన భార్య పతన పహజహన్ ఆలియాస్ శిరీషకు రాత్రి దాదాపు 8గంటల ప్రాంతంలో షాద్‌నగర్‌లో ఉండగా ఫోన్ చేసి ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక పోతున్నాని చావలనిపిస్తుందని ఫోన్ చేసి చెప్పాడు. ఇంట్లో ఎవరు లేకపోవడంతో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఉండగా మృతుడి అన్న, వదినలు అక్కడికి వెళ్లి తలుపులు తెరిచి అక్కడ అద్దెకు ఉంటున్న వారి సహాయంతో క్రిందికి దించి కొన ఊపిరితో ఉండగా షాద్‌నగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్లగా అతను అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సయ్యద్ తెలిపారు.

## వారం రోజుల్లో దేవస్థానం పున: నిర్మాణపు పనులు ప్రారంభిస్తాం : ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి

**పూడూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** వారం రోజుల్లో రాకంచెర్ల శ్రీ తిరుమలనాథస్వామి దేవస్థానం గుడి పున:నిర్మాణపు పనులు ప్రారంభిస్తామని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పూడూరు మండలం పరిధిలోని రాకంచెర్ల శ్రీ తిరుమలనాథస్వామి (యోగానంద లక్ష్మీ నర్సింహ్మాస్వామి) దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనే మంచి పేరు ప్రఖాతలు ఉన్న రాకంచెర్ల దేవస్థానం అభివృద్ధికోసం రాష్ట్ర ప్రభుత్వం ఎండోమెంట్‌నుండి రూ.50 లక్షల నిధులు మంజూరీ చేసిందని వివరించారు. శిథిలావస్థకు చేరిన గుడిని నూతనంగా నిర్మించే పనులను పాలక మండలి వారంరోజుల్లో ప్రారంభించాలని సూచించారు. దేవస్థానం పున: నిర్మాణంకోసం రాజకీయ పార్టీలకు అతీతంగా ముందుకు వచ్చి తమకు తోచిన సహాయ, సహాకారాలను అందించాలని పిలుపునిచ్చారు.



సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్కకు వినతి పత్రం ఇస్తున్న చందన్‌వెల్లి బాధితులు

## మాకు న్యాయం చేయండి

**షాబాద్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :**

మాకు న్యాయం జరిగేలా చూడండి అని చందన్‌వెళ్లి భూబాధితులు ఉన్నారు. గురువారం సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్కను కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని అసెంబ్లీలో లేవనెత్తాలని ఆయనకు చందన్‌వెల్లి భూబాధితులు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... అర్హులైన రైతులకు నష్టపరిహారం అందించకుండా, ప్రజాప్రతినిధులు, లీడర్ల బినామీల పేర్లపై ప్రభుత్వం ఇచ్చిన సొమ్మును కాజేశారన్నారు. జరిగిన అక్రమాలపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆవేధన వ్యక్తం చేశారు. న్యాయం కోసం గత నెల పది రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికైన మీరు స్పందించి అసెంబ్లీలో ఈ అక్రమాల లేవనెత్తి తమకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామసు ్థలు చేవెళ్ల స్వామి, సత్తయ్య, గోపాల్, రామస్వామి, కిష్టయ్య, నరేందర్ తదితరులు ఉన్నారు.

## పభుత్వ ఐటిఐలో ఈ నెల 12న అప్రెంటీస్ మేళా

**శామీర్‌పేట, సెప్టెంబరు 8, ప్రభాతవార్త ః** శామీర్‌పేటలోని ప్రభుత్వ ఐటిఐలో ఈ నెల 12న ఉదయం 10గంటలకు జాతీయ అప్రెంటీస్‌షిప్ మేళా జరుగుతుందని ఐటిఐ పాస్ అయిన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని శామీర్‌పేట ఐటిఐ ప్రిన్సిపల్ లలిత కోరారు. ప్రధానమంత్రి జాతీయ అ ప్రెంటీస్‌షిప్ మేళా జరుగుతున్నందున పరిశ్రమల వారు హాజరు అవుతున్నందున ఈ మేళాలో పాల్గొనే వారు విద్యా అర్హత ధృవీకరణ పత్రాలు తీసుకుని అప్రెంటీషిప్ వెబ్‌సైట్‌లో రిజిష్ట్రేషన్ చేసుకో వాలన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి సహకరించాలి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో నెలకొన్న కరెంట్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్, విద్యుత్ ఏఇ, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె కరెంట్ సమస్యలపై సమీక్షించారు. మున్సిపల్ కమీషనర్ వసంత, వైస్‌చైర్మన్ పలుగుల మాధ వరెడ్డి, మేనేజర్ మర్రి అంజిరెడ్డి, కౌన్సిలర్లు కొమ్మగోని రమాదేవి, బండారి అంజనేయులుగౌడ్, కొమ్మిడి అనురాధ, కడుపొల్ల మల్లేశ్, ఎస్‌కె.జహంగీర్, బేతాల నర్సింగ్‌రావు, రవీందర్ పాల్గొన్నారు.

## అర్హులైన వారికి బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలి

**మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ జాన్‌శ్యాంసన్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త**

రుణాల కోసం ధరఖాస్తులు చేసుకున్న అర్హులైన వారికి వెంటనే సంబంధిత శాఖల అధికారులతో బ్యాంకర్లు సమన్వయం చేసుకుని వారికి రుణాలు మంజూరు చేయాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ జాన్‌శ్యాంసన్ ఆదేశించారు. గురువారం మేడ్చల్ జిల్లా నూతన కలెక్టరేట్ భవనంలోని సమావేశ హాల్‌లో జూన్ త్రైమాసిక 2022కు సంబంధించి బ్యాంకర్లు, జిల్లా సంబంధిత శాఖల అధికారులతో సమావేశం అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ జాన్‌శ్యాంసన్ మాట్లాడుతూ రుణాల కోసం ధరఖాస్తులు చేసుకున్న వివరాలను ఎప్పటికపుడు పరిశీలించి జిల్లా అధికారుల సమన్వయంతో ఉండి మంజూరు చేయాలని బ్యాంకర్లను సూచించారు. ఎంసిఎంఇ, వ్యవసాయ, ఎస్‌హెచ్‌జి, వీధి వ్యాపారుల వివిధ రకాల రుణాలు ఆలస్యం చేయకుండా త్వరితగతిన మంజూరు చేయాలని బ్యాంకర్లను కోరారు. లీడ్ బ్యాంకు మేనేజర్ పి.కిషోర్‌కుమార్, ఆర్‌బిఐ, ఎల్‌బిఒ వైభవ్, జిల్లా పరిశ్రమల అధికారి రవీందర్, నాబార్డ్ డిడిఎం, కెనరా బ్యాంకు ఎజిఓం ఇందిర, యూనియన్ బ్యాంకు డిజిఎం, డిఆర్‌డిఓ పద్మజారాణి, డిఎఒ మేరిరేఖ, ఎస్సీ కార్పోరేషన్ బాలాజీ, తెలంగాణ బ్యాంకు ఎజిఎం పలువురు తదితరులు పాల్గొన్నారు.




కలెక్టరేట్‌లోని సమావేశ హాల్‌లో బ్యాంకర్ల,సంబంధిత శాఖల అధికారులతో జరిగిన సమావేశం పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ జాన్‌శ్యాంసన్, జిల్లా లీడ్‌బ్యాంకు మేనేజర్ కిషోర్‌కుమార్, పలువురు బ్యాంకర్లు, జిల్లా అధికారులు



భారీ వర్షానికి తెగిపోయిన బీటీరోడ్డు

## భారీ వర్షానికి తెగిన బీటీరోడ్డు

**బురాన్‌పూర్, మదన్‌పల్లి మధ్య రాకపోకలు బంద్**

**బొంరాస్‌పేట్,సెప్టెంబర్8,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. బురాన్‌పూర్ గ్రామ సమీపంలో ఉన్న చిన్నవాగు నుండి భారీగా వరద రావడంతో వరద ఉధృతికి మదన్‌పల్లి గ్రామానికి వెళ్ళె బీటీ రోడ్డు బ్రిడ్జికి రెండువైపుల కొట్టుకుపోయింది.దీంతో బొంరాస్‌పేట్, కొడంగల్, దౌల్తాబాద్ మండలాలకు చెందిన ప్రజలు వికారాబాద్ జిల్లా కేంద్రంకు వెళ్ళేందుకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.వీటితోపాటు మెట్లకుంట ఎల్లమ్మ చెరువు వరద,ఏర్పుమళ్ళ కాకరవాణి ప్రాజెక్టు నుండి భారీగా వరద నీరు రావడంతో వివిధ తాండలకు రాకపోకలు బంద్ కావడం జరిగింది. అక్కడి నుండి మండల కేంద్రంలోని చెరువులలోకి వరదనీరు భారీగా వస్తుండటంతో మండల కేంద్రంకు వచ్చివెళ్ళేందుకు రాకపోకలు బంద్‌కా వడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోన్నారు. భారీ వర్షానికి వరదలు రావడంతో వరి పంటలు నీటిలో మునిగిపొయి రైతులకు తీవ్రనష్టం ఏర్పాడింది.

### వినాయకుడిని పూజిస్తే అపనిందలు తొలుగుతాయి

**కందాడి సత్తిరెడ్డి**



వినాయక పూజలో పాల్గొన్న నాయకులు

**నాగారం సెప్టెంబర్8,ప్రభాతవార్త :** శ్రీవినాయక స్వామిని నిష్ఠతో పూజలు చేస్తే అపనిందలు తొలగి శుభాలు కలుగుతాయని మేడ్చల్ జిల్లా బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి కందాడి సత్తిరెడ్డి అన్నారు. వినాయకస్వామి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాగారం మున్సిపల్ పరిధిలోని సత్యనారాయణ కాలనీలో నెలకొన్న గణనాథున్ని బిజెపి నాయకులు స్వామిని ఆశీర్వాదం తీసుకున్నారు.అనంతరం నాయకులను మండప నిర్వా హకులు శాలువాతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అన్న ప్రసాద వితరణలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి,మున్సిపల్ టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు అన్నం రాజు శ్రీనివాస్ నాయకులు,కేశవ రెడ్డి,వీరన్న,లక్ష్మారెడ్డి,జగన్ గౌడ్,చిట్యాల శ్రీనివాస్ రెడ్డి,సూర్య శేఖర్ రెడ్డి,నరేష్,సురేందర్,మున్సిపల్ నాయకులు జిల్లా నాయకులు కార్యకర్తలు,కాలనీవాసులు,భక్తజనం పాల్గొన్నారు.

### మల్లారెడ్డి హాస్పిటల్ సేవలు అభినందనీయం



నిరుపేదలను హాస్పిటల్‌కు తీసుకెళ్లిన సర్పంచ్ మాధురి

**కీసర,సెప్టెంబర్8,ప్రభాతవార్త:** మల్లారెడ్డి హాస్పిటల్ సేవలు అభినందనీయమని సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్అన్నారు.కీసర గ్రామం నుండి గురువారం కంటి ఆపరేషన్,ఇతర అనారోగ్య సమస్యలతో భాదపడుతున్న వారిని హస్పిటల్‌కి తీసుకెళ్లి చూపించడం జరిగింది.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి హాస్పిటల్‌లో నిరుపేదలకు ఉచితంగా వైద్యం అందిచడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నాట్కోసేవలు ప్రశంసనీయం

**చిన్నారులకు యూనిఫాం పంపిణీ చేసిని సర్పంచ్**



చిన్నారులకు యూనిఫాం అందజేస్తున్న సర్పంచ్ రాజునాయక్

**నందిగామ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** చదువు ద్వారానే జీవితాలకు వెలుగులని భావించి గిరిజన చిన్నారి బాలికల చదువులకోసం ప్రోత్స హిస్తున్న నాట్కో ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమని చాకలిధనిగుట్ట సర్పంచ్ జెట్టావత్ రాజునాయక్ అన్నారు. గురువారం నందిగామ మండలం తాటిగడ్డ తండాలోని అంగన్‌వాడీ చిన్నారులకు నాట్కో ట్రస్ట్ ఆధ్వర్యంలో స్కూల్ యూనిఫాం,నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు సురేందర్‌నాయక్, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఎన్కెపల్లిలో ఘనంగా వినాయక నిమజ్జనం

**పూడూరు, సెప్టెంబర్ 8,ప్రభాతవార్త ;** పూడూరు మండలం పరిధిలోని ఎన్కెపల్లి గ్రామంలో హనమాన్ మందిరం,బిసి కాలనీలో ప్రతిష్ఠించిన వినాయక నిమజ్జనం గురువారం ఘనంగా జరిగింది.గత తొమ్మిదిరోజులుగా పూజలు అందుకున్న గణనాథుడిని బాజాభజంత్రీలతోపాటు, కోలాటాలు,భజనలుచేస్తూ వాడవాడలా కలియదిప్పుతూ ఊరేగింపుగా వెళ్లారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన భక్తులు అడుగుఅడుగునా దండకాలు వేస్తూ,టెంకాయ,గుమ్మడికాయలు కొడుతూ స్వామివారికి స్వాగతం పలుకుతూ ఎన్నెపల్లి చెరువులో నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా ఆదర్శమిత్ర యువజన సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూను ఎంకుల అనీల్ రూ. 48వేలకు,శివాజీయూత్ అసోషియేషన్‌లో ఏర్పాటు చేసిన గణేష్ లడ్డూను కిష్టం రవి రూ.38వేలకు కైవసం చేసుకున్నారు.సర్పంచ్ వనజా వేణుగోపాల్,నరేందర్,కిష్ట రవి,ఎస్ నవీన్, శంకరగౌడ్,ప్రసాద్‌గౌడ్,కిష్టం నరేష్,అంజయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



లడ్డూ వేలం వేస్తున్న దృశ్యం

# చిరస్మరణీయుడు మాజీ మంత్రి మాణిక్‌రావు

**మాణిక్‌రావు వర్ధంతి.. నివాళులర్పించిన నేతలు**



మాణిక్‌రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ

**తాండూరు, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** తెలంగాణ రాజకీయ దిగ్గజం, మాజీ మంత్రి ఎం.మాణిక్‌రావు తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడని ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డితో పాటు పలువురు టిఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు, అభిమానులు కొనియాడారు. మాణిక్‌రావు వర్ధంతిని పురస్కరించుకొని గురువారం తాండూరు పట్టణంలోని డిసిఎంఎస్ ముందు మాణిక్‌రావు విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డితో పాటు వివిద పార్టీల నేతలు వేరువేరుగా మాణిక్‌రావుకు నివాళులలర్పించారు. ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, మాణిక్‌రావు సతీమణి శశిప్రభ, మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు, మాజీ గ్రంథాలయ చైర్మన్ మురళీకృష్ణగౌడ్, మాజీ డిసిసిబి చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రత్నమాల, మాజీ డిపిసి సభ్యులు పట్లోళ్ల నర్సింలు, మాజీ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ రావూఫ్, నాయకులు పట్లోళ్ల బాల్‌రెడ్డి, కౌన్సలర్లు ప్రవీణ్‌గౌడ్, వెంకటన్నగౌడ్, బోయ రవిరాజ్, రాము, నాయకులు తదితరులు పాల్గొని మాణిక్‌రావు విగ్రహానిని పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిదంగా మ్మెల్యే రోహిత్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజుగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్‌నాయక్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీప, నాయకులు పట్లోళ్ల నర్సింలు, నర్సిరెడ్డి, బంటారం సుధాకర్, శ్రీనివాస్‌చారి, ఎం.శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు అప్పు(నయ్యూం) తదితరులు పాల్గొని మాణిక్‌రావు విగ్రహానికి నివాళులర్పించారు. అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ తాండూరు నియోజకవర్గ ఇంచార్జ్, ఏఐసీసీ ఉపా ధ్యక్షులు రమేష్ మహారాజ్, పెద్దెముల్ జెడ్పిటిసి ధారాసింగ్, మాజీ జెడ్పిటిసి రాకేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్, నాయకులు జనార్ధన్‌రెడ్డి, ఉత్తంచంద్, ఆలీం, పి. బస్వరాజ్, సర్దార్‌ఖాన్, సయ్యద్ షుకూర్, లింగదల్లి రవికుమార్‌తో పాటు మాణిక్‌రావ్ అభిమానులు, వివిద మండలాల పార్టీ నాయకులు తదితరులు వేరువేరుగా కార్యక్రమంలో పాల్గొని మాణిక్‌రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బిసీ సంఘం ఆధ్వర్యంలో జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్ నేతృత్వంలో నాయకులు జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, బసంత్‌కుమార్, లక్ష్మణచారీ, బాలు యాదవ్, రాము ముదిరాజ్, జుంటుపల్లి వెంకట్, బస్వరాజ్, శ్రీను తదితరులు పాల్గొని మాణిక్‌రావు విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. తెలంగాణ రాజకీయ దిగ్గజం మాణిక్‌రావు అని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో ఆయన చిరస్మరనీయుడని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# జై జై గణేష జయములివ్వు గణేషా..!

**-రాహుల్‌గాంధీ జోడోయాత్ర విజయవంతం కావాలి**

**- ప్రత్యేక పూజులు నిర్వహించిన వీర్లపల్లి శంకర్**



రాహుల్‌గాంధీ జోడో పాదయాత్ర విజయవంతం కావాలని విఘ్నేశ్వరునికి పూజల అనంతరం సంఘీభావం తెలుపుతున్న వీర్లపల్లి శంకర్

**నందిగామ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** కన్యాకుమారిలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మొదలు పెట్టిన భారత్ జోడో పాదయాత్ర విజయవంతం కావాలని షాద్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వీర్లపల్లి శంకర్‌తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు వినాయకులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నందిగామ మండలం అప్పరెడ్డిగూడ గ్రామంలో గురువారం కాంగ్రెస్ అగ్రనేత వీర్లపల్లి రాహుల్‌గాంధీ జోడో యాత్ర దిగ్విజయం కావాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు బిజెపి దేశాన్ని ఆర్థికంగా దివాలా తీయిస్తూ మరోపక్క ప్రజలను మంతం కుటం ప్రాంతం వర్ణం వర్గం పేరుతో ప్రజలను విడగొట్టి విచ్చన్నం చేయాలని చూస్తుందన్నారు. ఇలాంటి సమయంలో రాహుల్‌గాంధీ దేశాన్ని ఐక్యంగా ఉంచాలని దేశ ప్రజలందరిని ఒక్కతాటిపైకి తీసుకొచ్చి ప్రపంచంలో భిన్నత్వంలో ఏకత్వం గల ఏకైక దేశంగా భారతదేశాన్ని నిలబెటుతూ ప్రజల్లో ద్వేషాన్ని తొలగించి ప్రేమను పెంచాలను ఉద్దేశంతో కన్యాకుమారి నుంచి కాష్మీర్ వరకు మూడు వేల పైచిలుకు కిలోమీటర్లు మేర పాద యాత్ర చేపడుతున్నారని అన్నారు. రాహుల్‌గాంధీ చేపట్టిన పాదయాత్ర దిగ్విజయం కావాలని ఆయనకు శక్తినిచ్చి ఆరోగ్యం ప్రసాదించి జోడో యాత్ర విజయవంతంగా పూర్తి చేసేలా దీవించమని విఘ్నేశ్వరుని వేడుకున్నారు. వీర్లపల్లి వెంట ఎంపిసిలు కమ్మకృష్ణ, చంద్రపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ సీతారం, నాయకులు భగవాన్‌దాస్, మల్లేష్, ప్రభు, చిల్కమారి నర్సింలు, టైలర్ కృష్ణ, సత్యన్న, అంజిబాబు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్‌పంపిణీ

**శామీర్‌పేట, సెప్టెంబరు 8, ప్రభాతవార్త**

మూడుచింతలపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్‌ను అందజేసినట్లు దాత, మేడ్చల్ ఎంసి వైస్‌చైర్మన్ (కొల్తూర్) శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మూడుచింతలపల్లి మండలంలోని వివిధ గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్‌ను అందజేసినట్లు ఆయన వివరించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడ రాణించాలన్న లక్ష్యంతో సేవాభావంతో వారికి స్పోర్ట్స్ కిట్స్‌ను పంపిణీ చేయటం జరిగిందన్నారు. విద్యార్థులను చదువుతో పాటు క్రీడల్లో రాణించటానికి ప్రాధాన్యత ఇవ్వాలని స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేశామని ఆయన అన్నారు. మంత్రి మల్లారెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్‌ను అందించినందుకు మేడ్చల్ నియోజకవర్గ టిఆర్ఎస్ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి పాల్గొని ఆయనకు దన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు ఆడుకోవటానికి క్రీడా సామాగ్రిని శ్రీకాంత్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, టిఆర్ఎస్ అధ్యక్షులు మల్లేశ్‌గౌడ్, కార్యదర్శి అనిల్‌రెడ్డి, సర్పంచులు విష్ణువర్ధన్‌రెడ్డి, జాంరవి, జ్యోతి బాల్‌రాం, అంజనేయులు, నర్సింహ్మారెడ్డి, అనురాధరవీందర్‌రెడ్డి, ఇస్తారి, ఎంపిటిసి నాగరాజు, టిఆర్ఎస్ నాయకులు వి.మురళీగౌడ్, ఎన్.విష్ణుగౌడ్, జి.హరి మోహన్‌రెడ్డి, దత్తుగౌడ్, నర్సింహ్మారెడ్డి,బిక్షపతి, వెంకటేశ, మల్లేశ్, పలువురు నాయకులు టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

### నేడు మంత్రి హరీష్‌రావు పర్యటన విజయవంతం చేస్తాం

**మాజీ మంత్రి, ఎంఎల్‌సి పట్నం మహేందర్‌రెడ్డి వెల్లడి**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** మంత్రి హరీష్‌రావు శుక్రవారం తాండూరులో నిర్వహించే పర్యటనను విజయవంతం చేస్తామని మాజీ మంత్రి, ఎంఎల్‌సి డా.పట్నం మహేందర్‌రెడ్డి చెప్పారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు తెచ్చిన నిధులతో ఇప్పటికే తాండూరులో ఎన్నో పనులు జరిగాయని, రాబోయే రోజులలో మరిన్ని నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తామని తెలిపారు. గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మహేందర్‌రెడ్డి మాట్లాడుతు హరీష్‌రావు తాండూరు పర్యటనలో భాగంగా కోటిన్నర రూపాయలతో మాతా శిశు కేంద్రం ప్రారంభించనున్నారని తెలిపారు.దాంతో పాటు గతంలో మంత్రి కేటీఆర్ మంజూరు చేసిన సిమెంటు రోడ్ల నిర్మాణపు పనులను కూడా ఆయన శంఖుస్థాపనలు చేస్తారని అన్నారు. మార్కెట్‌యార్డు నిర్మాణపు పనులకు కూరగాయాలు, మంసపు మార్కెట్ నిర్మాణపు పనులకు మంత్రి శంకుస్థాపనలు చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమానికి మునిసిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, మండలాల నుంచి యంపిపిలు, జడ్‌పిటిసిలు, యంపిటిసిలు, సర్పంచ్‌లు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. కరోనా నుంచి కోలుకున్న తరువాత అభివృద్ధి గాడిలో పడిందని చెప్పారు. గతంలో తాను బాలుర, బాలికల మైనార్టీ గురుకులాల నిర్మాణాల కోసం ఎన్నో నిధులు తెచ్చామని గుర్తుచేశారు. సుమారు 2 వేల కోట్ల నిధులతో దశలవారిగా పనులు చేపటినట్లు గుర్తుచేశారు. మరిన్ని నిధులు తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌ను త్వరలో కలుస్తానని ఆయన చెప్పారు. ఇలా ఉండగా డబుల్‌బెడ్ రూం ఇళ్ళ కేటాయింపులో అధికారుల నిర్ణయమే ఫైనల్ అని మహేందర్‌రెడ్డి స్పష్టంచేశారు. జిల్లా కలెక్టర్, అధికారులు అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూంఇండ్లను కేటాయిస్తారని, వారి తరువాతనే ఎమ్మెల్యే నిర్ణయించవలసి ఉంటుందని స్పష్టం చేశారు. దళితబంధు, కొత్త పించన్లు, శాదిముబారక్, కల్యాణలక్ష్మి వంటి సంక్షేమ కార్యక్రమాలు పేదలకు ఎంతోగానో ఉపయోగపడుతున్నాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కరణం పురుషోత్తంరావు,మునిసిపల్ చైర్‌పర్సన్ స్వప్న పరిమళ్, మాజీ జడ్‌పిటిసి రవిందర్‌గౌడ్, రవూఫ్,పట్లోల్ల నర్సిములు, బాల్‌రెడ్డి, కౌన్సిలర్లు రత్నమాల, రామక్రిష్ణ, రవిరాజ్, జుబేర్, వెంకన్నగౌడ్, ప్రవీణ్‌గౌడ్, సీనియర్ నాయకులు వడ్డె శ్రీనివాస్ పాల్గొన్నారు.

### గీతామందిర్ భజన బృందానికి ద్వితీయ బహుమతి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ గీతామందిర్ భగవద్గీతా భక్తసమాజం బాలికలు భజన పోటీలో ద్వితీయ బహుమతి పొందారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతీలో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి భజన భారతి తెలంగాణ ఆధ్వర్యంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భజన పోటీలు నిర్వహిస్తున్నారు. ఘట్‌కేసర్ గీతామందిర్ భగవద్గీతా భక్తసమాజంకు చెందిన బాలికలు దివ్యగీతశ్రీ, సాయిగీతశ్రీ, శ్రావ్యగీతశ్రీ, సహస్ర, సాయి శ్రీవర్షిని, సాధన, భావన పోటీల్లో పాల్గొని ఉత్తమ గీతా గాత్రాన్ని ప్రదర్శించారు. వికాస్ అందించిన తబల శబ్దం సహకారంతో బాలికలు పోటీల్లో పాల్గొనగా ద్వితీయ బహుమతి సాధించారు. ఈసందర్భంగా బాలికలకు మెమెంటోతో పాటు ప్రశంసాపత్రాన్ని నిర్వహకుల చేతుల మీదుగా అందజేశారు.



కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## విజయవంతమైన భారత్ జోడో పాదయాత్ర

**కొడంగల్ రూరల్, సెప్టెంబర్, 8 (ప్రభాతవార్త):** దేశంలో ప్రజా సమస్యలను తెలుసుకునేందుకే ఏఐసీసీ జాతీయ నాయకులు రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు భారత్ జోడో పాదయాత్ర చేపట్టారని కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ నాయకులు అన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రకు సంఘీభావంగా గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోస్గి నుంచి హస్నాబాద్ మీదుగా కొడంగల్ వరకు పాదయాత్ర చేపట్టారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మాట్లాడుతూ దేశంలో బీజేపీ మతతత్వ రాజకీయాలకు పాల్పడుతూ ప్రజల మధ్య చిచ్చుపెడుతుంటే, రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసుగు చెందారని ఆరోపించారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను బురిడి కొట్టిస్తూ కుటుంబ పాలన కొనసాగిస్తుందని ఎద్దేవా చేశారు. రాబోయే రోజుల్లో బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం అన్నారు. రాబోయే రోజుల్లో రాహుల్‌గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు నందారం ప్రశాంత్, నయీం, కృష్ణంరాజు, ఎండీ.యూసుఫ్, సోమశేఖర్, దాము, ఆసిఫ్‌ఖాన్, తార్యానాయక్, శంకర్‌నాయక్, నర్సింహ్మా, సంజీవ్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, జి.రాము, రమేశ్, సంగప్ప, సాయిరెడ్డి, జనార్ధన్, రాజునాయక్, అశ్వాక్, హమీద్, వార్ల విజయ్‌కుమార్, రఘువర్ధన్‌రెడ్డి, నాగులపల్లి నరేందర్, నర్సిములు గౌడ్, వెంకట్రావ్, బి.వెంకట్‌రెడ్డి, వీరన్న, శ్రీనివాస్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, నర్సిములుగౌడ్, రాజేశ్‌రెడ్డి, జయక్రిష్ణ, వెంకట్రాములుగౌడ్, శివరాజ్, దస్తప్ప, మోహన్ పాల్గొన్నారు.

### సీఎంఆర్ కళాశాల యాజమాన్యం సేవలు అమోఘం

**ఎల్లంపేట గ్రామ సర్పంచ్ గణేష్, ఎంపిటిసి కుమార్**

**మేడ్చల్, సెప్టెంబర్ 8. ప్రభాతవార్త :** సీఎంఆర్ కళాశాల యాజమాన్యం రైతులకు చేసిన సేవలు అభినందనీయమని ఎల్లంపేట్ గ్రామ సర్పంచ్ గణేష్, ఎంపిటిసి కుమార్ యాదవ్‌లు అన్నారు. మేడ్చల్ మండలంలోని సీఎంఆర్ కళాశాల ఆధ్వర్యంలో ఎల్లంపేట గ్రామంలోని 40 మంది రైతులకు ఉపయోగపడే గడ్డికోత యంత్రాలు, స్పింగ్లర్లు, డ్రోన్ స్ప్రింగ్ మిషన్లు, పలు రకాల యంత్రాలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల అభ్యున్నతికి గాను వారికి వ్యవసాయంలో మరిన్ని సేవలు అందించేందుకు సీఎంఆర్ కళాశాల అందించిన ప్రోత్సాహం మేలు చేసేదిగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ టెక్నికల్ కళాశాల చైర్మన్ గోపాల్‌రెడ్డి, ప్రిన్సిపల్ నారాయణ, ఎస్‌టీఐ సురేష్, రోహిణిరెడ్డి, డీన్ వెంకటేశ్వర్లు, గ్రామ వార్డు సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### గౌడవెల్లిలో ఫిజియో థెరఫి దినోత్సవం

**మేడ్చల్, సెప్టెంబర్ 8. ప్రభాతవార్త :** ప్రపంచ ఫిజియో థెరఫి దినోత్సవం సందర్భంగా మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో గురువారం యశోద ఆస్పత్రి, కళాశాల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒకర్రు ఆరోగ్యంగా ఉంటేనే ఎక్కువ కాలం సంతోషంగా జీవిస్తామని ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్ అన్నాడు, ఆరోగ్యమే మహాభాగ్యము అనే సూక్తిని ప్రతి ఒక్కరు పాటించాలని, ఆరోగ్య ప్రాముఖ్యతను ఎప్పుడు గుర్తుంచుకుని వివిద రకాల వ్యాయామాలు చేస్తూ పోషక విలువల ఆహారాన్ని తీసుకోవాలని అన్నాడు. ఫిజియో థెరఫి పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, శరీరంలో చిన్ని శారీరక సమస్యలకు ఫిజియో థెరఫి ఎంతో దోహద పడుతుందని అన్నాడు, యశోద ఆస్పత్రి ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమం చేయడం ఎంతో అభినందనీయమని ఆయన పేర్కొన్నాడు, కార్యక్రమంలో యశోద ఆస్పత్రి డీన్ చంద్రశేఖర్, వార్డు సభ్యులు సదానంద్, గణేష్, ప్రభాకర్ శివకుమార్, రాజుగౌడ్, టీఆర్ఎస్ నాయకులు రవీందర్‌గౌడ్, యుగపతి, కాంగ్రెస్ నాయకులు నర్సింహరెడ్డి, వినోద్‌గౌడ్, రాజేష్ పాల్గొన్నారు.

### ఐటీఐ దరఖాస్తులకు ఆహ్వానం

**మేడ్చల్, సెప్టెంబర్ 8. ప్రభాతవార్త :** మేడ్చల్ ప్రభుత్వ ఐటీఐలో 2022 సంవత్సరానికి చేరేందుకు గాను ఈ నెల 17వ తేదీ లోగా ధరఖాస్తు చేసుకోవాలని ఐటీఐ ప్రిన్సిపల్ శైలజ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అందులో భాగంగా సంవత్సరం కోర్సుగా కోప, వెల్డర్, డిజిల్ మెకానిక్, రెండు సంవత్సరాలు కోర్సులు ఫిట్టర్, టర్నర్, ఎలక్ట్రిషన్, ఎలక్ట్రానిక్స్, మోటర్ మెకానిక్, వెహికిల్ ట్రేడ్ ప్రక్రియను ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.పూర్తి వివరాలకు ఐటీఐ మేడ్చల్.కం.ఇన్ అనే కాలేజి వెబ్‌సైట్‌ను సంప్రదించాలని, వాటితోపాటు 9985490144, 9912953263, 9963729969 నంబర్లల్లో సంప్రదించాలని కోరారు.

### నిరుద్యోగులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కె.కరుణాకర్ తెలిపారు. ఘట్‌కేసర్‌లోని అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ఇస్తామని ఆయన చెప్పారు. 18 నుంచి 30 సంవత్సరాల లోపు ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులకు ఎస్‌విఆర్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో నెలరోజుల పాటు కంప్యూటర్, ఐటిసి మార్కెటింగ్‌లో శిక్షణ ఇస్తామని రూ.2,700లు స్కాలర్‌షిప్ కూడా ఇస్తామని తెలిపారు. పదవతరగతి, పై విద్యార్హత కల్గిన యువత శిక్షణకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇతర వివరాలకు సెల్: 9948225634కు సంప్రదించాలని కరుణాకర్ కోరారు.

### స్వచ్ఛ గురుకుల్ కార్యక్రమాల్లో చేవెళ్ల పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు

**మొయినాబాద్ సెప్టెంబర్ 08, ప్రభాతవార్త :** స్వచ్ఛ గురుకుల్ కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థుల తల్లి దండ్రులు నాలుగోవ రోజు నిర్వహించే కార్యక్రమాల్లో గురువారం మొయినాబాద్ మండల పరిధిలోని తోల్కట్ట గ్రామ పరిధిలోని స్వేచ్చా బాలికల పాఠశాల విద్యార్థుల తల్లి దండ్రులు పేరెంట్స్ కమిటి, వంటగతి పరిశుభ్రత, మొక్కల తోటల పెంపకం, వినూత్న పద్దతిలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రమాదేవి మాట్లాడుతూ స్వచ్ఛ గురుకుల్ 7 రోజుల కార్యక్రమంలో భాగంగా 4వ రోజు కార్యక్రమాల్లో భా గంగా విద్యార్ధుల తల్లి దండ్రులను పేరెంట్స్ కమిటి మెంబర్స్ లక్ష్మణ్, శ్రీనివాస్, గిరిబాబు, శ్రీకాంత్, ప్రవీణ్ కుమార్‌లను ఆవ్వానించడం జరిగిందని వారితో పాటు ఉపద్యాయ బృందం మరియు విద్యార్ధులందరు కలిసి నాలుగోవ రోజు కార్యక్రమం పోస్టర్‌ను ప్రారంభించారు, అనంతరం వంటగది, భోజనశాల, కుళాయి ప్రాంతాల్లో , పాఠశాల చుట్టు వున్న పరిసరాలను ప్రిన్సిపల్ రమాదేవి ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్ధుల తల్లి దండ్రులు అందరు కలిసి పరిశుభ్రం చేయడం జరిగిందన్నారు, పేరెంట్ కమిటి మెంబర్స్ తల్లి దండ్రులు ఉపాధ్యాయులు, విద్యార్ధుల ఆరోగ్యం పట్ల ఒక్కొక్క విద్యార్ధి పట్ల ప్రత్యేక శ్రద్ద వహించే విధానం విద్యార్ధులను అన్ని క్రీడల్లో పాల్గొనేవిధంగా ప్రోత్సహించడం మరియు చదువు పట్ల ప్రత్యేక శ్రద్ద చూపించినందుకు ప్రిన్సిపల్ రమాదేవికి, ఉపద్యాయులందరికి విద్యార్ధుల తల్లి దండ్రులు పూలమాల వేసి సన్మానించడం జరిగిందన్నారు, తల్లి దండ్రులు సహకరిస్తే చేవెళ్ల పాఠశాలలోని విద్యార్ధులను అన్ని రంగాల్లో ముందుంజలో ఉంచుతామని తెలియజేసారు,

### ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉత్తమమైంది



షాబాద్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కొండా విజయ్

**షాబాద్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :**

"సమాజంలో అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని హూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండా విజయ్‌కుమార్ తెలిపారు. గురువారం షాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు గ్రహీతలు రియాజ్, నర్సింలు, రుక్మిణిలకు సన్మానం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... హైదరాబాద్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తనవంతు సహాయసహకారాలు ఉంటాయన్నారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వరి, డేవిడ్‌రెడ్డి, బాలకృష్ణ, మల్లిఖార్జున్, నిర్మల, రాంచెంద్రయ్య, వసుందర, శ్రీదేవి, ఆంజనేయులు, వెంకటరమణ, రాధా, సరోజ, ప్రభాకర్‌రెడ్డి, సిబ్బంది, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

### ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



పూర్వ ఉపాధ్యాయులకు,ఉపాధ్యాయులకు జరిగిన సన్మానంలో పాల్గొన్న సర్పంచు ఎం.లతరవీందర్, స్థానిక ప్రధానోపాధ్యాయులు మురళీ సన్మానించిన విద్యార్థులు

**శామీర్‌పేట, సెప్టెంబరు 8, ప్రభాతవార్త**

బాబగూడ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం జరిగింది. గురువారం శామీర్‌పేట మండలంలోని బాబగూడ ప్రాథమిక పాఠశాలలో గురుపూజోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. పూర్వ గురువులుగా భావించి రిటైర్డ్ ఉపాధ్యాయులు యాదగిరి, రాఘవరెడ్డి, భీమ్‌రెడ్డిలను ముందుగా సన్మానించారు. అదే విధంగ ఆ తరువాత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీని, మరో టీచర్‌ను కూడ సన్మానించారు. ఈ సందర్భంగ సర్పంచు మేడి లతరవీందర్ మాట్లాడుతూ గురువులను గౌరవించినపుడే సమాజం సక్రమ మార్గంలో పయనించి సర్వతోముఖాభివృద్ది చెందుతుందన్నారు. విద్యార్థుల భవిషత్ ఉపాధ్యాయల పైననే ఉంటుందన్నారు. పూర్వ ఉపాధ్యాయులను, ఉపాధ్యాయులను సన్మానించుకోవటం సంతోషకరమన్నారు.శామీర్‌పేట జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం నిర్మలబాయి, నర్సింగ్‌రావు,కుమార్, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

### అద్రాస్‌పల్లిలో బాధితులకు ఆర్థిక సహాయం

**శామీర్‌పేట, సెప్టెంబరు 8, ప్రభాతవార్త**

అద్రాస్‌పల్లి గ్రామంలో అనారోగ్యంతో ఇటీవల ఇద్దరు వేరువేరుగా మృతిచెందటంతో వారి బాధిత కుటుంబాల వారికి ఆర్థిక సహాయంను ఎంసిపల్లి మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు,స్థానిక ఎంపిటిసి జి.హన్మంతరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్‌లు పాల్గొని ఆర్థిక సహాయంను అందజేశారు. గురువారం మూడుచింతలపల్లి మండలంలోని అద్రాస్‌పల్లి గ్రామంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ తోటకూర జంగయ్యయాదవ్ సహకారంతో కుటుంబానికి ఐదు వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయంను ఆ కుటుంబాల వారికి వారు అందజేశారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్, మాజీ సర్పంచు యాదగిరి, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

# ఆసరా పింఛన్ ప్రొసిడింగ్‌లు అందజేసిన ఎమ్మెల్యే




మంచన్‌పల్లిలో లబ్ధిదారులకు ఆసరా పింఛన్ ప్రొసిడింగ్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి, ఎంపిపి మల్లేశం, సర్పంచ్ అంజనేయులు తదితరులు

**పూడూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** అర్హులైన వారం దరికి ఆసరా పెన్షన్‌లు అందజేయడమే ధ్యేయంగా టిఆర్ ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పూడూరు మండలం పరిధిలోని మంచన్‌పల్లి, పూడూరు, మన్నెగూడ, రాకంచెర్ల, కంకల్, పూడుగుర్తి, కండ్లపల్లి బాకాపూర్, ఎన్కెపల్లి, నిజాం ఎట్‌మేడిపల్లి, తుర్కఎన్కెపల్లి కెరవెళ్లి, ఘట్టుపల్లి గ్రామాల్లో నూతనంగా మంజూరీ అయిన ఆసరా పింఛిన్‌లను అబ్ధిదారులకు ఎంపిపి పూడుగుర్తి మల్లేశంతో కలిసి ప్రొసీడింగ్ స్మాట్‌కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసరా పించిన్లకోసం 65 సంవత్సరాల నుండి 57 సంవత్సరాలకు కుదించి రాష్ట్రంలో 10 లక్షల మందికి నూతన పెన్షన్లను మంజూరి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. పరిగి నియోజకవర్గానికి 10వేల నూతన పెన్షన్లు మంజూరి కాగా పూడూరు మండలానికి 13 వందల పైచిలుకు పెన్షన్లు వచ్చాయని వివరించారు. మిగతావారు కూడా నిరుత్సాహ పడకూడదని, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా మీసేవాలో ధరఖాస్తు చేసుకుంటే మంజూరీ అవుతుందని తెలిపారు. కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ వంటి పథకాల ద్వారా రూ, లక్షా 116 అందజేయడంవల్ల నిరుపేద కుటుంబాలకు పెళ్లిళ్ల సమయంలో బరోసానివ్వడం జరిగిందని పేర్కొన్నారు. సిఎం కెసిఆర్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని, గతంలో ఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టని పథకాలను టిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరికి అందేలా చూడాలని ప్రజా ప్రతి నిధులకు సూచించారు. ప్రజల తాగు. సాగునీటికోసం మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతులకు రైతుబంధు, రైతుభీమా వంటి పథకాలను అమలు పరుచడం గర్వించదగ్గ విషయమన్నారు. కంకల్ గ్రామానికి చెందిన నర్సింలు అనేవ్యక్తి గత నాల్లు సంవత్సరాల క్రింద గుండెపోటుతో మృతిచెందగా అతని కుటుంబానికి రూ.5 లక్షల రైతుభీమా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి మేఘమాలగుప్తా, మండల సర్పంచుల సంఘం అద్యక్షుడు అనంతరెడ్డి, సర్పంచులు అంజనేయులు, నవ్యానర్సింహ్మారెడ్డి, ఉదాన్‌రావు బుచ్చన్నయాదవ్, పెంటమ్మ, వనజా వేణుగోపాల్, అనిత, గోపాల్, యాదమ్మ, ఎంపిటిసి సల్మాతాజుద్దీన్, మండల రైతు సమన్వయ సమితీ కన్వీనర్ రాజేందర్‌రెడ్డి, ఎంపిడిఓ ఉమాదేవి, ఉప సర్పంచ్ టి రాజేందర్, మండల టిఆర్ ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు అజీమొద్దీన్, రాంరెడ్డి, అజారుద్దీన్, శ్రీనివాస్‌గుప్తా, లక్కం సత్యనారాయణ, సిహెచ్ నర్సింహ్మా, హరీశ్వర్‌రెడ్డి, వినయ్‌రెడ్డి, రమేష్‌గౌడ్, దయానంద్ గౌడ్, పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి గౌరవ ప్రదమైనది

**పెద్దేముల్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవ ప్రదమైనదని ప్రధానోపాధ్యాయులు దూస రాములు అన్నారు. ఎద్దేముల్ మండలం మంబాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న విజయలక్ష్మి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైంది. గురు పూజోత్సవమును పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా చైర్‌పర్సన్ సునితామహేందర్‌రెడ్డి, ఎంఎల్‌ఏ మెతుకు అనంద్. జిల్లా కలెక్టర్ నిఖిల, జిల్లా విద్యాదికారి రేణుకదేవి చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకున్న విజయలక్ష్మిని గురు వారం పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ విజయలక్ష్మి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకోవడం పాఠశాలకే గర్వకారణమని అన్నారు. అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులకు ఎప్పుడు గుర్తింపు ఉంటుందని అన్నారు. విజయలక్ష్మి మాట్లాడుతూ తన సేవలను గుర్తిస్తు అవార్డు ఇచ్చినందుకు చాల సంతోషమని, ఈ అవార్డు తన భాధ్యతలను మరింత పెంచిందని అన్నారు. తమ పాఠశాలలో పనిచేస్తున్న విజయలక్ష్మికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు రావడం అభినందనీయమని ఉపాధ్యాయులు మాధురి తదితరులు హర్షం వ్యక్తంచేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు రావడం పాఠశాలకే గర్వకారణం

**మండల బీసి సంఘం అధ్యక్షుడు కుర్వ బాల్‌రాజ్**

**పెద్దేముల్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం ఇందూరు జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న అనంత నర్సింహకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు రావడం పాఠశాలకే గర్వకారణమని మండల బీసీ సంఘం అధ్యక్షుడు కుర్వ బాల్‌రాజ్ అన్నారు. జిల్లా ఉపాధ్యాయుడుగా అనంతనర్సింహకు అవార్డు రావడంతో గురువారం ఇందూరు జడ్‌పిహెచ్‌ఎస్‌లో గ్రామస్థులు, ఉపాధ్యాయులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కుర్వ బాల్‌రాజ్, మాజీ ఉపసర్పంచ్ పటేల్ రాంరెడ్డి, ప్రధానోపాధ్యాయులు అక్కమహాదేవి, ఎస్‌ఎంసి చైర్మెన్ రేణుక మాట్లాడుతూ అత్యంత గౌరవప్రదమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, అందుకే తలిదండ్రుల తర్వాత ఆస్థానము ఉపాధ్యాయులకే లభించిందని అన్నారు. అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయులకు ఎప్పుడు గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజయ్య, ఆనంద్‌కుమార్, శకుంతల, జి.నర్సిములు, అనంత నర్సింహ, విజయానంద్, వెంకటేష్, లింగమూర్తి, పి.నర్సిములు, అనురాధ, అంబదాస్, గ్రామ యువకులు బురాన్‌పూర్ వెంకటేష్ పాల్గొన్నారు.

### దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

పూడూరు మండలం పరిధిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహ్మస్వామి (తిరుమలనాథస్వామి) దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం గురువారం ఘనంగా జరిగింది. దేవస్థానం చైర్మన్‌గా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన జాజుల నర్సింహ్మతోపాటు పాలక మండలి సభ్యులుగా రాంగోపాల్, వై యాదయ్య, కె నర్సింలు, చాందీబాయిలను ఈఓ నరేందర్, ఇన్‌స్పెక్టర్ మధుకర్‌లు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు మల్లేశం, అరవింద్‌రావు, జడ్పీటీసి మేఘమాలగుప్తా, మండల సర్పంచుల సంఘం అద్యక్షుడు అనంతరెడ్డి, సర్పంచులు నర్సింహ్మారెడ్డి, ఉదాన్‌రావు బుచ్చన్నయాదవ్, మాజీ సర్పంచ్ జాజుల శ్రీనివాస్, మండల రైతు సమన్వయ సమితీ కన్వీనర్ రాజేందర్‌రెడ్డి, మండల టిఆర్‌ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు అజీమొద్దీన్, రాంరెడ్డి, అజారుద్దీన్, శ్రీనివాస్‌గుప్తా, లక్కం సత్యనారాయణ, సిహెచ్ నర్సింహ్మా, హరీశ్వర్‌రెడ్డి, వినయ్‌రెడ్డి, సధానందంగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



శివారెడ్డిగూడ హనుమాన్ యూత్ గణనాధునికి పూజ చేసిన ఏడిఈ శ్రీనివాసులురెడ్డి, ఆర్‌బిఎస్ సమన్వయకర్త అంజిరెడ్డి

## లంబోధరునికి భక్తి, శ్రద్ధలతో నిత్య పూజలు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** విఘ్నేశ్వరస్వామికి భక్తులు నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన మండపాలలో ప్రజాప్రతినిధులు, నిర్వహకులు భక్తి, శ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. సాంస్కృతిక, అన్నదాన కార్యక్రమాలు జరుగుతున్నాయి. పలు చోట్ల శుక్రవారం వినాయక నిమజ్జనం చేసేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. యువజన, కాలనీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని హనుమాన్ యూత్ అసోసియేషన్ గణనాధున్ని విద్యుత్ ఏడిఈ కెపి.శ్రీనివాసులురెడ్డి, రైతుబంధుసమితి సమన్వయకర్త కొంతం అంజిరెడ్డిలు పూజలు దర్శించుకొని పూజలు చేశారు. నిర్వహకులు మిర్యాల సతీష్, బతుకుల సాయిగౌడ్, అరవింద్, కిరణ్, రిత్విక్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## కొందుర్గు తహసీల్దార్‌గా రమేష్‌కుమార్

**కొందుర్గు, సెప్టెంబర్ 8, (ప్రభాతవార్త) :** కొందుర్గు నూతన తహసీల్దారగా కె.రమేష్‌కుమార్ గురువారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల తహసీల్దార్‌గా పనిచేసిన రమేష్‌కుమార్ బదిలీపై గురువారం కొందుర్గు తహసీల్దార్‌గా వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ తహసీల్దార్‌గా ఉన్న తౌఫిక్ అమ్మద్ రమేష్‌కుమార్‌కు బాధ్యతలు అప్పజెప్పారు. కాగా తౌఫిక్ అహ్మద్ చేవేళ్ల రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.

## విద్యార్థి అదృశ్యం

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** నీట్ పరీక్షలో ర్యాంక్ తక్కువ రావడంతో ఓ విద్యార్థి ఇంటి నుంచి చెప్పాపెట్టకుండా వెళ్లిపోయిన సంఘటన సంగారెడ్డి పట్టణంలో గురువారం జరిగింది. విద్యార్థి తండ్రి కథ నం ప్రకారం...పట్టణ శివారులోని పోతిరెడ్డిపల్లి కేఎస్‌నగర్ కాలనీలో నివా సం ఉండే ఫిజియోథెరపిస్ట్ నంబి వేణుగోపాల్ తనయుడు నంబి డాన్ వేదాంత్(18) ఇటీవల నీట్ పరీక్ష రాశాడు. పరీక్షలో ర్యాంక్ తక్కువగా రావ డంతో గురువారం ఉదయం 6 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరికి చెప్ప కుండా బయటికి పోయాడన్నారు. కుమారుడు ఎంతకూ ఇంటికి రాకపోవడంతో బంధువులు, స్నేహితుల వద్ద ఆచూకి కోసం వాకాబు చేసినా ప్రయో జనం లేకుండా పోయింద న్నారు. ఇంట్లో నుంచి వెళ్లే సమయంలో బ్లాక్ కలర్ ప్యాంట్, బ్రౌన్ కలర్ టీషర్టు వేసుకుని ఉన్నాడ న్నారు. విద్యార్థి తండ్రి ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## జోడో యాత్ర సక్సెస్ కావాలని పూజలు చేసిన వీర్లపల్లి శంకర్

**కొందుర్గు, సెప్టెంబర్ 8, (ప్రభాతవార్త) :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత జోడో యాత్ర విజయవంతం కావాలని ఆపార్టీ షాద్‌నగర్ నియోజకవర్గం ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. గురువవారం చౌదరిగూడెం మండలం రావిర్యాల గ్రామంలోని వినాయక మండపానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జోడో యాత్రకు సంఘీభావం ప్రకటించారు. జోడో యాత్ర ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రవేశించగానే రాహుల్‌గాంధీకి మద్దతుగా ప్రతి కార్యకర్త పాపల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు రాజు, పార్టీ నాయకులు చెన్‌పల్లి ఆంజనేయులు, బోరిగ నరేందర్, నీలమ్మ, సత్తయ్య, భ్యాగరి రవికుమార్, జక్కని రవి తదితరులు పాల్గొన్నారు.



రాహుల్ గాంధీ పాదయాత్రకు సంఘీభావం తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

# చోరీ చేసిన దొంగలను వెంటనే గుర్తించాలి

**- షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**

**భవాని మాత ఆలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**

**షాద్‌నగర్, సెప్టెంబర్ 8, (ప్రభాతవార్త) :** వందల సంవత్సరాలు చరిత్ర కలిగిన భవాని మాత ఆలయంలో చోరీ జరగడం చాలా బాధకరమైన విషయమని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఆలయంలో జరిగిన చోరీ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ గురువారం ఆలయాన్ని సందర్శించి చోరీజరిగిన తీరును అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్తానిక సీఐ నవీన్‌కుమార్‌తో మాట్లాడారు. పోలీస్ శాఖ అధికారులతో మాట్లాడి చోరీకి పాల్పడిన వారిని వెంటనే గుర్తించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దేవాలయాల్లో దొంగతనాలు జరగడం చాలా బాధకరమైన విషయమని ఇలాంటి సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన దేవాలయ సిబ్బందిని ఆదేశించారు. దుండగులను వెంటనే శిక్షించాలని పోలీసులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక సర్పంచి సాయి ప్రసాద్‌యాదవ్, మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, వైస్ ఛైర్మన్ నటరాజన్, టీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు బెంది శ్రీనివాస్‌రెడ్డి, నారాయణయాదవ్ తదితరులు ఉన్నారు.



స్థానికులతో వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

### ఆలయాలను రక్షించాల్సిన బాధ్యత అధికారులదే - వీర్లపల్లి శంకర్

భవాని మాత ఆలయంలో బుధవారం రాత్రి జరిగిన దొంగతనాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ వీర్లపల్లి శంకర్ గురువారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకొని చోరీ జరిగిన తీరును స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఆలయాల్లో దొంగతనాలు జరగడం చాలా బాధకరమని ఆలయాలను సంరక్షించే బాధ్యత ఆలయ అధికారులదేనని ఆయన అన్నారు. ఆలయంలో సీసీ కెమెరాలు లేకపోవడం, కనీసం కాపలదారులను సహితం ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన మండి పడ్డారు. ఆలయాలకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వీర్లపల్లి వెంటన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



చోరీకి సంబంధించిన వివరాలు అడుగుతున్న వీర్లపల్లి శంకర్

## రంజోల్‌లో ఆసరా పెన్షన్ పత్రాల పంపిణీ

**జహీరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రంజోల్ గ్రామంలో గురువారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని విధంగా తెలంగాణలో 46లక్షల కుటుంబాలకు ఆసరా పెన్షలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందన్నారు. రంజోల్‌లో 228 మందికి రూ. 2016, ఆరుగురికి రూ. 3016 చొప్పున పెన్షలు మంజూ రైనట్లు, లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, కార్డులు అందించామన్నారు. కార్యక్రమంలో ఆత్మకమిటి చైర్మన్ పెంటారెడ్డి, టిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్, రైల్వేబోర్డు సభ్యులు షేక్ ఫరీదోద్దీన్, మున్సిపల్ కమీషనర్ సుభాష్‌రావు, మాజీ మండల అధ్యక్షులు వైద్యనాథ్, నాయకులు మద్దరాంరెడ్డి, ఇజ్రాయిల్ బాబి, సత్యం ముదిరాజ్, దేవాని బాబు, గంజాయి మోహన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

### నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించన ఎమ్మెల్యే

**జహీరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** తొలిపూజలందుకునే పార్వతీ తనయుడు వినాయకుడిని గంగమ్మ ఒడికి చేర్చే నిమజ్జనం కార్యక్రమాలు ప్రశం తంగా సాగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సూచించారు. గురువారం జహీరాబాద్ మండలంలోని కొత్తూర్(బి) గ్రామ శివారులో జహీరాబాద్-బీదర్ రోడ్డుపై ఉన్న నారింజ ప్రాకెక్టును పోలీసులు, అధికారులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 9న జహీరాబాద్ పట్టణంతో పాటు న్యాల్ కల్, మొగుడంపల్లి మండలాల నుంచి వినాయకులను నిమర్జనం చేసేందుకు నారింజకు వస్తారని, అందుకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట సిఐ తోట భూపతి, ఎస్ఐ పరమేశ్వర్, టిఆర్‌ఎస్ నాయకులు పెంటారెడ్డి, బోడ భాస్కర్, భాస్కర్, నామరవికిరణ్‌గుప్తా ఉన్నారు.

## నీట్ పరీక్ష ఫలితాల్లో మెరిసిన వికారాబాద్ విద్యార్థి

**వికారాబాద్, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త :** నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్)లో ఇండియా లెవల్‌లో వికారాబాద్ ప్రాంతానికి చెందిన విద్యార్థి 264 వ ర్యాంకు సాధించి ఔరా అనిపించాడు. వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండలం కామారెడ్డిగూడ కు చెందిన సామల మహేందర్‌రెడ్డి, మమత ల కుమారుడు సామల సాత్విక్‌రెడ్డి నగరంలోని శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు. ఇంతలోనే నీట్ పరీక్ష రాసి 264 ర్యాంకు సాధించాడు. విషయం తెలుసుకున్న కామారెడ్డిగూడ వాసులు, బంధువులు విద్యార్థి సాత్విక్‌రెడ్డి కి అభినంధనలు తెలిపారు. విద్యార్థి సాత్విక్‌రెడ్డి తల్లిదండ్రుల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. పుత్రోత్సాహంతో సాత్విక్ నోరు తీపి చేసి ఆనంద భాష్పాలు రాల్చారు. పుత్రుడు పుట్టినప్పుడు కాదు..పుత్రుడు ప్రయోజకుడు అయినప్పుడే తల్లిదండ్రులకు నిజమైన సంతోషం కలుగుతుంది అనే మాటను సాత్విక్‌రెడ్డి నిజం చేశాడంటూ.. తల్లిదండ్రులు మహేందర్‌రెడ్డి, మమతలు ఆనందం వ్యక్తం చేశారు.

## టిఆర్‌ఎస్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి : ఎమ్మెల్యే

**న్యాల్‌కల్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**

టిఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రాష్టం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని జహీరా బాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. గురు వారం మండలంలోని శంశల్లాపూర్, గణేశ్‌పూర్, హుసెల్లి, మామిడ్గి, ఖలీల్‌పూర్ గ్రామాల్లో 1 కోటి 5లక్షల రూపాయల సిడిపి, ప్రత్యేక నిధులతో సిసి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజా కార్యక్ర మాలు నిర్వహించిన పనులకు శ్రీకారం చుట్టారు. ఆయా గ్రామాల్లో అసరాపెన్షన్ లబ్ధిదారులకు మం జూరు పత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి కుటుంబం టిఆర్‌ఎస్ అందిస్తున్న సంక్షేమ పథకాలను అందుకున్నారని గుర్తుచేశారు. రైతులు, వ్యాపారులు, ప్రజలు, విద్యార్థులు, అధికారులకు సంక్షేమ పథకాలను గతంలో ఏప్రభుత్వం అందించ లేదని, టిఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథ కాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. కార్య క్రమంలో ఎంపిపి అధ్యక్షురాలు అంజమ్మ, జడ్పీ టిసి సభ్యురాలు బోడ స్వప్న భాస్కర్, ఆత్మకమిటి చైర్మన్ పెంటారెడ్డి, టిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు మున్నూర్ రవీందర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు రవి, ప్రధాన కార్యదర్శి పీటర్‌రాజు, సర్పంచులు మీనాక్షి ఈశ్వర్, లక్ష్మి, సుధారాణి వెంకట్‌రెడ్డి, జగదాంబ వినయ్, చంద్రన్న, నాయకులు నిరంజన్‌రెడ్డి, నర్సప్ప, శ్రీనివాస్, మారుతి, కిష్టారెడ్డి, ఇజ్రాయిల్‌బాబి, రత్నం, జనార్ధన్‌రెడ్డి, తుక్కారెడ్డి, ఇమ్రాన్, ఖుర్షీద్, శివశరణప్ప, ఎంపిడిఓ సుమతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నిమ్మజ్జనం

**రాజేంద్రనగర్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాజేంద్రనగర్ మండలం బుద్వేల్ రైల్వే స్టేషన్ బస్తీలో కమిటీ హాల్ భవనంలో ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజులు పూజలందుకున్న వినాయకుడి లడ్డును సత్యనారాయణ గుప్తా రూ.1 లక్షా 36వేలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు సత్యనారాయణగుప్తాను ఘనం గా సన్మానించి లడ్డును అందజేశారు.




గణేష్ లడ్డును దక్కించుకున్న సత్యనారాయణగుప్తాను సన్మానించిన దృశ్యం






















# సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్‌ను పునరుద్దరించాలి

**సంగారెడ్డి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:**

నూతన విద్యా విధానం(ఎన్ఇపి) 2020ని రద్దు చేయాలని,ప్రత్యామ్నాయ విద్యావిధానాన్ని రూపొం దించాలని, సిపిఎస్‌పథకాన్ని రద్దుచేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రపతికి కోటి సంతకాల సేకరణతో మెమోరండం సమర్పించే కార్యక్రమంలో భాగంగా గురువారం సదాశివపేట పట్టణంలోని పాఠశాలలను సంద ర్శించి ఉపాధ్యాయుల సంతకాల సేకరణ కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాలికల హైస్కూల్ సదాశివపేట నందు ఉపాధ్యా యులను ఉద్దేశించి టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు మాట్లాడుతూ నూతన విద్యా విధానం వల్ల విద్యార్థుల డ్రాప్ అవుట్ పెరిగే ప్రమాదం ఉందని, డిటెన్షన్ పాలసీ తిరిగి రావడంతో పేద పిల్లలు చదువుకు దూరమైయ్యే అవకాశం ఉందని, విద్య కేంద్రీకరణ, ప్రైవేటీకరణ, కార్పోరేటికరణ, కాషాయికారణ జరిగే ప్రమాదం పొంచి ఉందన్న నూతన విద్యా విధానం వెంటనే రద్దు చేసి ప్రత్యామ్నాయ పాలసీని రూపొందించా లని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేసింది. భారత ప్రజాస్వామ్య స్పూర్తికి విరుద్దంగా రూపొందించ బడిన ఈ విద్యా విధానం పట్ల దేశవ్యాప్తంగా విఘరీతమైన వ్యతిరేకత వ్యక్తం అవుతుందని ప్రభుత్వం మాత్రం గుట్టుచప్పుడు కాకుండా అమలు చేయడానికి పూనుకోవడం సమంజసం కాదని తెలిపారు. అదే విధంగా అసంబద్దమైన కాంట్రీబ్యూటరి పెన్షన్ పథకం(సిపిఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాలికలపాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు ధనశ్రీపాల్గొన్నారు.

## ఘనంగా సన్మానం

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** పట్టణంలోని పాత బీసీ గురుకుల పాఠశాలలో భవన నిర్మాణ కార్మికులకు, మేస్త్రీలకు ఉచితంగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గురువారం ముగింపు సందర్భంగా భవన కార్మికులు, మేస్త్రీలు ఇన్‌స్ట్రక్టర్లకు నగేష్, తారాసింగ్‌లకు పూల మాల శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పి.నర్సింలు, పి.రాజు, పండరి, రహమత్, రజినికాంత్, ఎన్.శ్రీను, హన్మంతు, ఎన్.మోజేస్ ఉన్నారు.

## న్యాల్‌కల్ పిహెచ్‌సిని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

**న్యాల్‌కల్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువా రం జిల్లా వైద్యాధికిరిణి డాక్టర్ గాయత్రి దేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రికి చేరుకున్ని గాయత్రిదేవి ఆస్పత్రి పరిసరాలను పరిశీలించారు. ఆస్పత్రిలోని గదులను సందర్శించి డాక్టర్ శ్వేతప్రియతో పలు విషయాలను అడగితెలుసుకున్నారు. ఆస్పత్రిలో చికిత్సలు అందుకుంటున్న రోగులతో గాయత్రిదేవి చర్చించి ఆస్పత్రి సౌకర్యాలపై, వైద్యులు, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు.







## నాయిబ్రాహ్మణులకు ఇచ్చిన హామీలు నేరవేర్చాలి

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** సిఎం కేసీఆర్ నాయీ బ్రాహ్మణులకు ఇచ్చిన హామీలను వెంటనే నేరవేర్చలని సంగారెడ్డి జిల్లా కో ఆర్డినేటర్ వి.నరేందర్ ప్రభుత్వానికి డిమండ్ చేశారు. గురువారం ఆయన నారాయణఖేడ్‌లో నాయిబ్రాహ్మణులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు సంవత్సరాల క్రితం సిఎం కేసీఆర్ వ్యక్తిగత రుణాల కింద రూ.1లక్ష వరకు మంజూరుచేస్తామని అప్పట్లో హామినిచ్చా రు. అప్పటినుంచి ఇప్పటివరకు ఆరు సంవత్సరాలు దాటినా మంజూరు చేసిన పథకాలు, ఇచ్చిన హామీలు ఎక్కడవేసిన గొంగడి అక్కడేఅన్న చందం గా మారిందన్నారు. కులవృత్తినే నమ్ముకుని జీవిస్తున్న మాకు సిఎం కేసీఆర్ అసెంబ్లీ సమావేశాల్లో నాయిబ్రాహ్మణులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆయన కోరారు. 50 సంవత్సరాలు దాటిన వారికి వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేసి నాయిబ్రాహ్మణులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని నాయిబ్రాహ్మణులు కోరుతున్నారు. నారాయణఖేడ్ నాయిబ్రాహ్మణ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచితంగా పరికరాల పంపిణీ

**జోగిపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** అందోలు మండల పరిధిలోని 130 మంది దివ్యాంగులకు వివిధ రకాల ఉపకరణాలు, సహాయ పరికరా లను గురువారం డిడబ్లువో పద్మావతి, అందోలు జడ్పీటిసి రమేష్ అంద చేశారు. జోగిపేట ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పలు గ్రామాలకు చెందిన దివ్యాంగులకు ఈ పరికరాలను ఉచితంగా పంపిణీ చేశారు. జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని దివ్యాంగులకు సంగారెడ్డి మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్దుల సంక్షేమ శాఖ, ఆలిమ్కోల సంయుక్త ఆధ్వర్యంలో పరికరాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఎంపిడివో సత్యనారాయణ, ఆలిమ్కో సభ్యులు, సిడిపివో రేణుక తదితరులు పాల్గొన్నారు.

## జిన్నారం పిహెచ్‌సిని పరిశీలించిన సర్పంచ్

**జిన్నారం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం పంచాయతీ బాధ్యులు, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సందర్శించారు. గురువారం సర్పంచ్ లావణ్య శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ నీలం సంజీవ, టిఆర్ఎస్ నాయకులు వెంకటేశంగౌడ్ ఆస్ప త్రిని సందర్శించి పరిసరాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య సిబ్బంది సమయ పాలన పాటించడం లేదని డిఎం హెచ్ఓ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. వైద్య సిబ్బంది ఇక నుంచైనా సమ యపాలన పాటిస్తూ రోగులకు అందుబాటులో ఉండాలని సూచిం చారు. ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను సిబ్బందిని అడగి తెలుసుకున్నా మని, పరిష్కారానికి పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళతామన్నారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, వార్డు సభ్యులు ఉన్నారు.

## నేడు బాలాజీ నగర్‌లో అన్నదానం

**పటాన్‌చెరువు, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** వినాయక నవరాత్రులను పురస్కరించుకుని ఆయా వాడల్లో కొలువున్న గణనాథులు నిత్యం భక్తుల పూజా కార్యక్రమాలు అందుకుంటున్నారు. ఉత్సవాల్లో భాగంగా బాలాజీ నగర్ ఉత్సవ కమిటి, బాలాజీ నగర్ యూత్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో ఈ నెల 9వ తారీఖున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటి బాధ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాత్రి 7గంటలకు మండపంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహంచనున్నట్లు, భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని ఏకదంతుడిని దర్శించుకుని ప్రసాదాన్ని స్వీకరించాలని 6వ వార్డు కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్‌రెడ్డి వినతి చేశారు.










## వినాయక మండపాలను దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**అమీన్‌పూర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** వినాయక చవితి నవరాత్రు లను పురస్కరించుకొని అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలు పటేల్‌గూడ గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను గురు వారం పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి దర్శిం చుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నిమజ్జనాల సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రధాన చెరువుల వద్ద ప్రభుత్వ శాఖల సమయంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## వాటర్‌ట్యాంక్ ప్రారంభం

**సంగారెడ్డి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీమాణిక్‌ప్రభు ఆలయంలో నూతన బోరింగ్, వాటర్ ట్యాంక్‌ను పిఎంఆర్ డెవలపర్స్ పులిమామిడి రాజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు పిఎంఆర్ డెవలపర్స్ పులిమామిడి రాజును పూలమా లలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చాపల సంఘం అధ్యక్షులు హన్మంతు, సభ్యులు ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు తుల్జారామ్, కౌన్సిలర్ సతాని శ్రీశైలం, పవన్, చిదానందం, చంద్రశేఖర్, విజయ, శంకర్ ప్రభు, ఎశ్వకర్, వెంకటేశం, మనోహర్, నారాయణ, నాగభూషణం, అన్నమ్మ, ఉష, నిర్మల, అనురాధలు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్‌లు పంపిణీ

**అమీన్‌పూర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్లు అందిస్తు న్నామని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 7, 13వ వార్డులలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 68మంది లబ్దిదారులకు ఆసరా పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సుజాత, ఆర్ఓ వెంకటరామయ్య, కౌన్సిలర్ రాజు, లావణ్య శశిధర్‌రెడ్డి, కృష్ణ. కల్పన ఉపేందర్‌రెడ్డి, చంద్రకళ గోపాల్, కో అప్షన్ సభ్యులు రాములు, పార్టీ అధ్యక్షులు బాల్‌రెడ్డి, ఆలయ సభ్యులు అంజిముదిరాజ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిపాల్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.







## మత్స్యకారుల ఆర్థిక అభ్యున్నతికి కృషి : ఎమ్మెల్యే

**రామచంద్రాపురం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నా రని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రాయసముద్రం చెరువులో గురువారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపపిల్లలను విడుదలచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజక వర్గ పరిధిలోని 525 చెరువులలో 59 లక్షల 49 వేల చేప పిల్లలను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సదవకాశాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్పనగేష్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్‌గౌడ్, టీఆర్ఎస్ పార్టీనాయకులు ఆదర్శ్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, గోవిద్, మత్స్యసహకార సొసైటీ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిద్దేశ్వరస్వామి ఆలయం హుండీ లెక్కింపు

**కంగ్టి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** శ్రీసిద్దేశ్వర స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు చేశారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉమ్మడి జిల్లా సూపరింటెండెంట్ శివరాజ్ పర్యవేక్షణలో లెక్కింపు చేపట్టినట్లు ఈవో శివరుద్రప్ప తెలిపారు. 11నెలల తర్వాత హుండీ లెక్కింపులో భాగంగా రూ. 1,56,375 ఆదాయం వచ్చినట్లు తెలి పారు. గత శ్రావణమాసం నెల రోజుల పాటు ఈ ఆలయంలో ప్రత్యేక అభిషేక పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎండోమెంటన శాఖ సిబ్బంది సంగమేశ్వర్, భుజంగం, అర్చకులు జయకృష్ణ, మల్లయ్య స్వామి ఉన్నారు.




